విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శుక్రవారం 31 జనవరి, 2025 4 పేజీలు

అన్న క్యాంటీన్లను ఆదర్శంగా నిర్వహించండి

కమిషనర్ సూర్య తేజ

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలోని కావలి, ఆత్మకూరు, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, కందుకూరు మున్సిపాలిటీల పరిధిలోని అన్న క్యాంటీన్లను ఆదర్శంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్లకు నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, అన్న క్యాంటీన్ల స్పెషల్ అధికారులు, క్యాంటీన్ ల నిర్వాహకులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించి నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లను ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో పాత మున్సిపల్ ఆఫీస్, తడికల బజార్ కూడలి, ఇందిరా భవన్ రోడ్డు, ఫిష్ మార్కెట్, వెంగళరావు నగర్, మద్రాసు బస్టాండ్, రామ లింగాపురం కూడలి ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి ప్రజలకు మూడు పూటలా ఆహారాన్ని సరియైన సమయమునకు అందిస్తున్నామని తెలియజేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 7 అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షిస్తూ వాటి నిర్వహణ తీరును ఇంకా మెరుగుపరిచి, ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా తీర్చిదిద్దాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అన్న క్యాంటీన్లలో క్వాలిటీ, క్వాంటిటీలను మెరుగుపరిచి, ఆహారంలో రుచి శుచి ఉండేలా అధికారులు, సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అన్నా క్యాంటీన్ల నిర్వాహకులు ప్రతీ క్యాంటీన్ లో తప్పనిసరిగా 7 మంది సిబ్బంది ఉండేలా చూసుకోవాలని, ఒక వాచ్మెన్, ఒక టోకన్లు ఇచ్చే వ్యక్తి, ముగ్గురు సప్లయర్స్, క్లీనింగ్ చేయడానికి మరో ఇద్దరు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆహారం తయారీ ప్రాంతం నుంచి క్యాంటీన్ లకు సరఫరా చేసేందుకు, క్యాంటీన్లో ప్రజలకు వడ్డించేందుకు అవసరమైన మేరకు సిబ్బందిని పెంచుకోవడంతో పాటు తోపులాటలు జరగకుండా సెక్యూరిటీ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. సిబ్బంది హాజరు పట్టిక, విజిటర్స్ హాజరు పట్టిక, ఫిర్యాదుల పట్టికలను ప్రతి క్యాంటీన్లో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అన్ని క్యాంటీన్లలో సీ.సీ. కెమెరాలను ఏర్పాటు చేసియున్న కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా పర్యవేక్షించాలని స్పెషల్ ఆఫీసర్లును ఆదేశించారు. ప్రతి క్యాంటీన్లో స్వచ్ఛమైన తాగునీరు కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత, ఎప్పటికప్పుడు ఆహారపు ప్లేట్లను వేడి నీటితో శుభ్రపరచడం, అందుకోసం వాటర్ హీటర్ ఏర్పాటు, ప్లేట్లు కడిగే ప్రాంతంలో ప్లాట్ఫారం ఏర్పాటు, రూఫ్ ఏర్పాటు, మురుగు నీరు పోవడానికి ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఆహారం అందించే వేళలను రద్దీ మేరకు పెంచడం, ఎక్కువ ఆహారం అవసరమైన క్యాంటీన్ కు ఎక్కువ మొత్తంలో సరఫరా చేయడం వంటి అంశాలపై దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను

2లో

కమ్యూనిస్టు చరిత్ర ఒక్కసారి చదివితే
100 సార్లు రామాయణం చదివినంత ఫలితం వస్తుంది

గోరంట్ల వెంకన్న

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరం లో జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ సందర్భంగా నెల్లూరు నగరంలో ముత్తుకూరు రోడ్ సెంటర్లో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో మూడు రోజులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రజా గాయకుడు తెలంగాణ ఎమ్మెల్సీ గోరంట్ల వెంకన్న ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకమ్యూనిస్టు పార్టీ చరిత్ర చదివితే, 100 సార్లు రామాయణం చదివినంత ఫలితం వస్తుందని గోరంట్ల వెంకన్న అన్నారు. అలాగేనెల్లూరు జిల్లా ఉద్యమాల ఘట్టాన్ని ఎంతోమంది మేధావులుకవుల్ని అందించినటువంటి జిల్లా అని పుచ్చలపల్లి సుందరయ్య, డాక్టర్ రామచంద్రారెడ్డి, జక్కా వెంకయ్య లాంటి విప్లవకారులు ఈ నెల్లూరులో జన్మించారని అట్లాంటి జిల్లాలో సిపిఎం రాష్ట్ర మహాసభలు జరగడం ఎంతో సంతోష్ మని ప్రజల సమస్యల మీద పోరాడుతూ హక్కుల సాధనకై కృషి చేస్తున్నటువంటి పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఈ సందర్భంగా మూడు రోజులు జరిగినటువంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి డబ్బు కళాకారుల నృత్యాలు చూపరులను ఎంతో ఆకర్షించాయి.

1,2,3 తేదీల్లో సీపీఐ(యం) 27వ రాష్ట్ర మహాసభలు

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: సిపిఎం రాష్ట్ర మహాసభలు నెల్లూరులో నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు గురువారం నెల్లూరులోని శేషారెడ్డి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు నెల్లూరులోని అనిల్ గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని ఈ ప్రాంగణానికి సీతారామ్ ఏచూరి వేదికగా ఈ మహాసభలునిర్వహిస్తున్నామన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య సారధ్యాన నెల్లూరులో 1978లో 13వ రాష్ట్ర మహాసభలు నెల్లూరులో నిర్వహించడం జరిగిందని ఆ తరువాత దాదాపు 45 సంవత్సరాల తర్వాత మరోసారి సీపీఐ(యం) మహాసభ లకు ఆతిధ్యమిస్తున్న నెల్లూరు. కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఆదరించడంలో నెల్లూరు ముందు ఉంటుందని ఈ మహాసభల సందర్భంగా రాష్ట్రంలోని 5 ప్రాంతాల నుండి పతాక యాత్రలు వస్తాయని వాటిలో ఒకటి విశాఖపట్నం నుంచి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటు టికెట్లకు వ్యతిరేకంగా ఆ ప్రాంతం నుంచి ఒక జెండా యాత్ర అదేవిధంగా తాడేపల్లి ప్రాంతం నుంచి మరొక జెండా యాత్ర పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సహాయ కార్యదర్శి అందించాలని కోరుతూ ఆ ప్రాంతం నుంచి మరొక జెండా యాత్ర, నంద్యాల ప్రాంతం నుంచి ఒక జెండా యాత్ర కడప స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం పై చేస్తున్న పోరాట ప్రాంతం నుంచి మరొక జెండా యాత్ర బయలుదేరి 31వ తేదీ రాత్రి నెల్లూరుకు చేరుకుంటాయని ఒకటో తేదీ ఉదయం మహాసభల ప్రాంగణంలో ఈ జెండాలు అందజేయడం జరుగుతుంది ఈ మహాసభ ప్రారంభపు సభ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని అనంతరం మధ్యాహ్నం నుంచి ప్రతినిధుల సభలు జరుగుతాయని మూడవ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు నెల్లూరు ఆత్మకూరు బస్టాండ్ నుంచి దాదాపు 50 వేల మందితో మహా ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది అనంతరం నాలుగు గంటలకు వి ఆర్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు ఈ మహాసభలకు కేంద్ర కమిటీ నుంచి ఎం ఏ బేబీ, బీవి రాఘవులు, అరుణ్ కుమార్ హాజరవుతారు. మూడో తేదీ జరిగే బహిరంగ సభలో సిపిఎం కేంద్ర కమిటీ నాయకులు ఎం ఏ బేబీ, బృందావత్, బివి రాఘవులు లతోపాటు రాష్ట్ర నాయకులు పలువురు పాల్గొంటారు అని తెలిపారు. ప్రధానంగా ఈ మహాసభలలోకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా ప్రజల ప్రజా దోపిడీని కొనసాగిస్తున్నాయి. వాటిపై సుదీర్ఘంగా చర్చలు జపి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, ఎం మోహన్ రావు, చంద్ర రాజగోపాల్, మాదాల వెంకటేశ్వర్లు కే అజయ్ కుమార్, రెహానా బేగం, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్‌కు మూర్ఛ..
వాహనం పైకి దూసుకెళ్లిన చెత్త తరలించే ఆటో

- స్కూటీ ధ్వంసం - నెల్లూరు బారకాసు వద్ద ఘటన

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరు కార్పొరేషన్ కు చెందిన చెత్త తరలించే ఆటో నగరం లోని బారకాసు వద్ద గురువారం బీభత్సం సృష్టించింది . డ్రైవర్ అకస్మాత్తుగా మూర్ఛ వచ్చి వడిపోయాడు. డ్రైవింగ్ ఉండగా పడిపోవడంతో వాహనం అదుపుతప్పి చూనుకుపోయింది. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్ ఆటో చెత్త 'సేకరించి తీసుకువెళుతోంది. ఆటో బారకాసు లోని మున్సిపల్ ఉద్యోగుల భవనం సమీపానికి వచ్చే సరికి ఆటో డ్రైవర్ వెంకటేశ్వర్లు అకస్మాత్తుగా మూర్ఛ వచ్చి వడి పోయాడు. ఆటో అదుపుతప్పి దూసుకెళ్లిపోయింది. అక్కడ పెట్టిన స్కూటీ నుంచి ఢీకొని పక్కనే ఉన్న మట్టి దిబ్బను ఎక్కి ఆటో ఆగింది. ఈ సంఘటన సమాచారం తెలిసిన ప్రాంత శానిటరీ ఇన్స్పెక్టర్ షరీఫ్ శానిటేషన్ కార్యదర్శులు. అక్కడకు చేరుకున్నారు. మూర్ఛతో పడిపోయిన డ్రైవర్ వెంకటేశ్వర్లు ను 108 ద్వారా ఆస్పత్రికి తరలించారు. సంఘటనలో స్కూటీ వాహనం ముగ్గ నుగ్గయింది. ఆటో దూసుకొచ్చిన సమయంలో అక్కడ పెద్దగా జనసంచారం లేదు. లేదంటే వలు ప్రాణాలు గాల్లో కలిసిపోయేవి. ఆన్నత్రి పాలయ్యేవారు. పోలీసులు అక్కడకు చేరుకుని జరిగిన సంఘటనపై విచారణ నిర్వహించారు.

ఆదర్శంగా నిర్వహించండి

(మొదటి పేజీ తరువాయి) చూసుకోవడం, క్యాంటీన్ నిర్వహణపై ప్రజల నుంచి ప్రతి రోజూ అభిప్రాయాలు సేకరించడం, సేకరించిన అభిప్రాయాలను ఉన్నతాధికారులకు చేరవేయడం, అభిప్రాయాల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. క్యాంటీన్ల ప్రాంగణంలో పూల మొక్కలను పెంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు.పోలీసు విభాగం వారి సహకారంతో అవసరమైన క్యాంటీన్లలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్న క్యాంటీన్ల నిర్వహణకు సంబంధించిన ఏ ఒక్క అంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఏవైనా సమస్యలు ఉంటే తప్పనిసరిగా తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ ఆదేశించారు. పాత మున్సిపల్ కార్యాలయంలోని నిరాశ్రయులు మూడు పూటల అన్న క్యాంటీన్ల కు వచ్చి ఆహారాన్ని స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా మున్సిపాలిటీల పరిధిలో కూడా అర్బన్ హోమ్ లెస్ పీపుల్ సెంటర్లను ఏర్పాటు చేసి నిరాశ్రయులకు మూడు పూటల ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ నందన్, స్పెషల్ అధికారులు చెన్నుడు, కావలి, ఆత్మకూరు, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, కమిషనర్లు, వేణు, రహంతూ జానీ, శేషగిరి రావు, క్యాంటీన్ల నిర్వాహకులు గణేష్, అనిల్, సాయి, నిఖిల్ పాల్గొన్నారు.

స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-అనంతసాగరం: అనంతసాగరం మండలంలోని బీసీ, కాపు, రెడ్డి, కమ్మ, వైశ్య, ఎస్సీ, కార్పొరేషన్ స్వయం ఉపాధి రుణాల కోసం ఫిబ్రవరి 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐజాక్ ప్రవీణ్ గురువారంరా తెలిపారు. రుణాల కొరకు అర్హత కలిగిన వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రెండు పాస్ ఫోటోలు ఏపీ ఓబి ఎంఎంఎస్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

రైతులు డ్రిప్ కోసం దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-ఉదయగిరి: మండలంలో వ్యవసాయ రైతులు బిందు సేద్య పరికరాలైన డ్రిప్పులను పొందుటకు ఈనెల 31 లోపు నగదు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని మండల ఉద్యాన వనం అధికారిని ఓ. జయశ్రీ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అప్పసముద్రం గ్రామం లో రైతులకు అమే డ్రిప్పు పరికరం పై అవగాహన కల్పించి మాట్లాడుతూ రైతులు బిందు సేద్య రుణాలు చెల్లించుటకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఆమె తెలిపారు వ్యవసాయ డ్రిప్ దరఖాస్తులు చేసుకునే రైతులు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సిబ్బందిని కలిసి నగదును చెల్లించాలన్నారు. రైతులు ఎటువంటి సందేహం ఉన్న వ్యవసాయ సహాయకులను కలిసి ఎంతవరకు అవసరం అగును అంతవరకు మాత్రమే నగదును చెల్లించి ఈ పరికరాలను ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. సిబ్బంది కార్యాలయంలో అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని 31 లోపు ప్రతి రైతు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

ఘనంగా పివిఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: 24వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మధిర మధు ఆధ్వర్యంలో కందుకూరు ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు సీనియర్ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మదిర మధు ఆధ్వర్యంలో వారి ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి 24వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పివిఆర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాల బ్రహ్మచారి, కొండలరావు, ఒంకారం, బ్రహ్మానందం సుబ్బారావు సుభాని, బ్రహ్మయ్య, బ్రహ్మతేజ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అహింసే అత్యున్నత కర్తవ్యం

విశాలాంధ్ర-కావలి: అహింసే అత్యున్నత కర్తవ్యం, మనం దాన్ని పూర్తి స్థాయిలో సాధన చేయలేకపోయినా, దాని గొప్పతనాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలని, మానవతా దృక్పథంతో హింసామార్గం నుంచి సాధ్యమైనంత వరకూ దూరంగా ఉండాలని మహాత్మ గాంధీ ఆకాంక్షించారని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ పేర్కొన్నారు. గురువారం మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా రెడ్ క్రాస్ ప్రాంగణంలోని ఆ మహనీయుని విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ, అణగారిన, సామాజికంగా వెనుకబడిన, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్ముడు అవిశ్రాంత కృషి చేశారని, వారి జీవితం, సిద్ధాంతాలు ప్రపంచానికి స్ఫూర్తిని పంచుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు కలికి శ్రీహరిరెడ్డి, కె.హరినారప రెడ్డి, గాదిరెడ్డి హరనాథ్, బియస్ ప్రసాద్, ఐ.రాజశేఖర్, రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

సైడు కాలువకు శంకుస్థాపన

విశాలాంధ్ర-ఉదయగిరి: పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక వైపు ఉన్న వీధిలో సైడ్ కాలువకు గురువారం శంకు స్థాపన చేశారు. ఎంపీపీ నిధులతో ఈ సైడ్ కాలనీ నిర్మిస్తున్నట్లు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు మూలే పద్మజ వినయ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి బిట్ వన్ ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతి, ఎంపీటీసీ షేక్ పెద్ద మస్తానీ వార్డు మెంబర్లు ఉప్పుటూరు శీను, ఉప్పుటూరి హరి, ఎం.ఎ.రియాజ్, ఎస్దాని, 4వ వార్డ్ మెంబర్ ఖాదర్ బాషా, 8వ వార్డ్ నెంబర్ జెబి, వక్ బోర్డ్ మెంబర్ గడియాల్సి ఎస్ధాన్ వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు అకుల్ రెడ్డి పాల్గొన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ మరియు సోషల్ జస్టిస్ కమిషన్ (డిల్లీ)నెల్లూరు జిల్లా సెక్రటరీ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు స్థానిక ఎమ్మార్వో ఆఫీసులో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి సహకారంతో కందుకూరు పట్టణంలోని కెజీబీవీ విద్యాలయం లోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ రవ్వా అరుణ, ప్రిన్సిపల్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

మనుబోలులో ఉచిత పశుగర్భకోస చికిత్స శిబిరం

విశాలాంధ్ర-మనుబోలు: స్థానిక మనుబోలులో ఉచిత పశు గర్భ కోస చికిత్స శిబిరం ఉచిత ఆరోగ్య శిబిరము నిర్వహించడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశు వైద్య శిబిరాలను మనుబోలు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏడి గురువారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన మనుబోలు పశు వైద్య కార్యాలయంలో గురువారం శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలో రెండు టీములుగా విడి ప్రతి విలేజ్లో వైద్య సేవలు అందించామని అన్నారు. పెద్ద పశువులకు చిన్న పశువులకు నటల నివారణ కార్యక్రమం చేపట్టామన్నారు. ఎన్నడు లేని విధంగా పెద్ద పశువులకు నులి పురుగుల మందును తాగించడం జరిగిందన్నారు. మండలంలో షుమారు పదివేల పశువులకు నటల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా గొర్రెలకు 6801 నట్టల నివారణ మందులు పంపిణీ చేసేమన్నారు. గొర్రెలు మేకలకు దూడలకు ముఖ్యంగా పెద్ద పశువులకు డి వార్మింగ్ మందులు ఉచితంగా సరఫరా చేసామని సహాయ సంచాలకులు డాక్టర్ గురవారెడ్డి ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి తెలియజేశారు. అదేవిధంగా గర్భకోశ వ్యాధులకు కూడా వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 18 పంచాయతీల్లో ఈ కార్యక్రమం పూర్తయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మనుబోలు నీటి సంఘం అధ్యక్షులు పచ్చిపాల రామిరెడ్డి, సుధీర్ రెడ్డి, రాయపాటి కిరణ్, కలికి రమేష్రెడ్డి, సిబ్బంది గౌతమి, సీనయ్య పాల్గొన్నారు.

మహాత్మ గాంధీకి ఘన నివాళులర్పించిన విఎస్యూ ఉపకులపతి



విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజీ ఎన్.ఎస్.ఎస్ యూనిట్-4 ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పుష్పాంజలి అర్పించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సారంగం విజయభాస్కర రావు, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గాంధీజీ సిద్ధాంతాలను స్మరించుకుంటూ సత్యం, అహింస, సత్యాగ్రహం వంటి విలువలను పాటించేలా ప్రతిజ్ఞ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి రిజిస్ట్రార్డాక్టర్ కె.సునీత, ప్రిన్సిపల్ ఆచార్య సి.హెచ్ విజయ, కావలి పీ.జి సెంటర్ ప్రిన్సిపల్ ఆచార్య టీ.వీరారెడ్డి సి.డి.సి.డిన్ హుస్సేనయ్య, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ హనుమరెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సుజయ్ కుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ సాయి ప్రసాద్ రెడ్డి, ఫైనాన్స్ ఆఫీసర్ చాముండేశ్వరి, అధ్యాపకులు అధ్యాపకతర సిబ్బంది మరియు విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

CIN: L05005AP1990PLC011276

రిజిస్టర్డ్ ఆఫీస్ : వెంకన్నపాలెం గ్రామం, టి.పి. గూడూరు మండలం, నెల్లూరు జిల్లా, ఏపీ పిన్-524 002

ఫోన్: 88976 28787, ఇమెయిల్: cs@sharatindustries.com, వెబ్సైట్ : www.sharatindustries.com

31 డిశంబర్ 2024 తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలలు ముగింపునకు ఏకీకృత ఆడిట్ చేయబడని ఆర్థిక ఫలితాల ప్రకటన

మొత్తం వెరసి రూ. లక్షలలో (షేర్ డేటా కాకుండా)

వ సం	వివరాలు	త్రైమాసికం ముగింపు			తొమ్మిది నెలలు ముగింపు		సంవత్సరం ముగింపు
		31.డిశంబర్.24	31.సెప్టెంబర్.24	31.డిశంబర్.24	31.డిశంబర్.24	31.డిశంబర్.24	31.మార్చి.24
		ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేసినది
1	నిర్వహణ నుండి మొత్తం ఆదాయం	9,663.82	10,056.42	6,084.32	28,734.61	23,821.81	30,274.69
2	మొత్తం ఖర్చులు	9,299.25	9,514.14	5,962.50	27,404.41	23,059.18	29,508.77
3	ఈ కాలానికి పన్నుతర్వాత నికర లాభం (పన్నుకు ముందు, ప్రత్యేకమైన మరియు/లేదా అసాధారణ ఐటమ్‌లు)	364.57	542.29	121.82	1,330.21	762.63	765.92
4	ఈ కాలానికి పన్నుతర్వాత నికర లాభం (ప్రత్యేకమైన మరియు/లేదా అసాధారణ ఐటమ్‌ల తర్వాత)	264.17	372.71	90.91	942.46	551.73	587.30
5	ఈ కాలానికి మొత్తంగా సమగ్ర ఆదాయం (ఈ కాలానికి (పన్నుతర్వాత)కి కలిగియున్న లాభం మరియు ఇతరత్రా సమగ్ర ఆదాయం) (పన్ను తర్వాత)	**264.17**	**372.71**	**90.91**	**942.46**	**551.73**	**587.99**
6	ఈక్విటీ వాటా మూలధనం	**2,391.25**	**2,391.25**	**2,391.25**	**2,391.25**	**2,391.25**	**2,391.25**
7	ముఖ విలువ రూ. 10 చొప్పున ఒక్కో వాటాకు ఆర్జనలు						**6,001.36**
8	మౌలిక మరియు డైల్యూట్ అయిన ఇపిఎస్ రూ.లలో						
	మౌలిక మరియు డైల్యూట్ అయిన ఇపిఎస్ రూ.లలో	**1.10**	**1.56**	**0.38**	**3.94**	**2.31**	**2.46**

గమనిక : ముఖ్యమైన స్టాండలోన్ ఫలితాల సంఖ్యలు క్రింది విధంగా:

వ సం	వివరాలు	త్రైమాసికం ముగింపు			తొమ్మిది నెలలు ముగింపు		సంవత్సరం ముగింపు
		31.డిశంబర్.24	31.సెప్టెంబర్.24	31.డిశంబర్.24	31.డిశంబర్.24	31.డిశంబర్.24	31.మార్చి.24
		ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేసినది
1	నిర్వహణ నుండి ఆదాయం	9,663.82	10,056.42	6,084.32	28,734.61	23,821.81	30,274.69
2	ఈ కాలానికి పన్నుకు ముందు నికర లాభం	364.57	542.29	121.82	1,330.21	762.63	765.92
3	ఈ కాలానికి పన్ను తర్వాత నికర లాభం	264.17	372.71	90.91	942.46	551.73	587.30

ఎ) పైన పేర్కొనబడిన సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్‌లలో దాఖలు చేసిన త్రైమాసిక ముగింపు ఫలితాల సవివరమైన స్వరూపానికి సంగ్రహరూపం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి స్వరూపం స్టాక్ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ బిఎస్ఇ లిమిటెడ(www.bseindia.com) లో లభ్యమగును మరియు కంపెనీ వెబ్‌సైట్ www.sharatindustries.com లో చూడవచ్చును.

బి) గత కాలాల అంకెలు. ప్రస్తుత కాలాల వివరణకు సరిపోల్చుటకు అవసరమైన చోట తిరిగి సమీకరించబడినవి.

ప్రదేశం: నెల్లూరు

తేదీ: 29 జనవరి 2025

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

ఎస్. ప్రసాద్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్

(డిఐఎన్: 00069094

ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: కొండాయపాలెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు మాట్లాడుతూ భారతదేశ జాతిపిత, స్వాతంత్ర్య సమర యోధులు ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, సోమేశ్వర రావు విద్యార్థులు పాల్గొన్నారు.

చేవూరులో పొలంబడి కార్యక్రమం

విశాలాంధ్ర-గుడ్లూరు: మండలం లోని చేవూరు రైతు సేవా కేంద్రం పరిధిలోని గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం బడి కార్యక్రమా న్ని నిర్వహించడం జరిగినది. వ్యవసాయ శాఖ మరియు అనుబంధ రంగాలు పొలంబడి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ మాట్లాడుతూ వరిపంటలో పాముపొడ తెగులు నివారణ చర్యల గురించి రైతులకు వివరిస్తూ ఈ తెగులు కారణంగా ధాన్యం దిగుబడి 10 నుంచి 20 శాతం వరకు తగ్గుతుందన్నారు. ప్రొపికొనజోల్ లేద హెక్సాకొనజోల్ మందును పిచికారీ చెయ్యాలి. అప్పటికి నివారణ కానియడల మందును మార్చి మరోసారి పిచికారీ చేయాలని సూచించారు. కాగా టెబ్యుకొనజోల్ అజాక్సి స్ట్రోబిన్ మందు ఎకరానికి 300 మిల్లీలీటర్లు లేదా టెబ్యుకొనజోల్ ౦ ట్రైఫ్లాక్సి స్ట్రోబిన్ మందు ఎకరానికి 160 గ్రాములను నీటిలో కలిపి పిచికారీ చేయాలని, దీనివల్ల 20 నుంచి 30 రోజుల వరకు పాముపొడ, పొట్టకుళ్లు, మానిపండు, అగ్గితెగులు, గోధుమ మచ్చ వంటివి సోకవని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమములో నాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

ఎస్సి, ఎస్టీ, బిసి, కాపు, మైనారిటీలకు రుణాలు మంజూరు

విశాలాంధ్ర-రాపూరు: రాష్ట్ర ప్రభు త్వం సేల్స్ ఎంప్లాయిమెంట్ కోరకు 2024-25 ఆర్థిక సంవత్స రం నకు గాను ఎస్టీ, ఎస్సీ, బిసి, కాపు, ఈ బిసి, మైనారిటీ వర్గములు వారికి వ్యక్తిగ త రుణాలు మంజూరు కొరకు జనవరి 30 నుండి ఫిబ్రవరి 77వ తేది వరకు ఆన్ లైన్ నందు ఓబిఎంఎంఎస్ (ఆన్ లైన్ చెనిపిషరా మెనేజ్ మెంట్ స్కీమ్) దరఖాస్తు చెసుకోన వలయును.ఇందుకు కావలసినవి కులు ధృవీకరణ పత్రం, ఆదాయం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు,బ్యాంక్ పాస్ బుక్, ఫోటో తీసు కోని ఆన్ లైన్ సెంటర్లలో దరఖాస్తు చెసుకోన వలయును.21 సం నుండి 50 సం లోపు వారు అర్హులు, ఐవన్ బి సెక్టార్ లోన్లు (కిరాణా మరియు ఫ్యాన్సీ) బర్రెలు, గొర్రెలు, జనరిక్ మెడికల్ షాపులుబీ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రాపూరు:తుమాయి,గుండా రుపల్లి,గిలక పాడు, నవాబు పేట, మసీదు పేట, సిద్ధ వరం, జోరేపల్లి, చెర్లో పల్లి, బోజ్జనపల్లి బీపీ పిజిబి పెంచలకోన: తెగచర్ల, గోవును పల్లి, పెనుబర్తి బీకేనరా బ్యాంక్ రాపూరు, సంక్రాంతిపల్లి, శానయ పాళేం, కంబాలపల్లి, వెపినాపి, నెల్లెపల్లి, ఏపూరు, పంగిలిగుండ వోలు, ఆకలి వలస ఎస్‌బిఐ రాపూరు: రాపూరు గ్రామా లకు కెటాయించిన బ్యాంక్ లలో ఎస్‌సిపిపి 32 యూనిట్లు, బిసి ఏపి 30 యూనిట్లు మిగిలిన కార్పోరేషన్‌లకు రాలేదని మండల అభివృద్ధి అధికారిణి (ఎంపిడిఓ) భవాని తెలియజేసారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గుడ్లూరు: స్థానిక గుడ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఎంపీపీ పులి రమేష్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు శాఖల వారీగా నివేదికలో హాజరు కావాలని అన్నారు. అలాగే మండలంలోని అందరూ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, జడ్పిటిసి, కో ఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు తప్ప సరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

గాంధీజీ చూపిన మార్గాన్ని అందరూ అనుసరించాలి

విశాలాంధ్ర-కావలి: మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని నెల్లూరు జిల్లా.. కావలిలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించిన కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి.. కావలి మాగుంట పార్వతమ్మ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు మహాత్మాగాంధీ సేవలు అమోఘమని అని ఆయన కొనియాడారు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాడిపోషణకు వెన్నుదన్నుగా పశు ఆరోగ్య శిబిరాలు

ముద్దుమూడి పశు ఆరోగ్య శిబిరంలో పశువులకు ఆరోగ్య చికిత్సలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం ముద్దుమూడి గ్రామంలో గురువారం పశు ఆరోగ్య శిబిరంలో డాక్టర్ మహమ్మద్ షరీఫ్ పశు వులకు ఆరోగ్య చికిత్సలు నిర్వహించ మన్నరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశువర్ధన్ పశుసంవర్ధక శాఖ ప్రతిష్టాత్మకంగా ముందస్తు ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామంలో పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరాలను రైతుల ఉపయోగించుకోవాలని పశువులకు ఉచిత వైద్య పరీక్షలు మందులు సరఫరాతో గ్రామస్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 118 దూడలకు, 103 పెద్ద పశువులకు, 48 గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది. 24పశువులకు సాధారణ చికిత్సలు, గేదెలు, ఆవులకు చూడి పరీక్షలు నిర్వహించి పునరుత్పత్తి సమస్యలున్న 15 పశువులకు గర్భకోశ వ్యాధులచికిత్స చేయడం జరిగింది. సన్నజీవాలకు బొబ్బ వ్యాధి టీకాలు వేయడం జరిగింది. రైతులు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటించి, పశు వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి వ్యాధి నిరోధక టీకాలతో జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు పశువైద్య అధికారి డా. మహమ్మద్ షరీఫ్ తెలిపారు. కార్యక్రమంలో ముద్దుమూడి గ్రామ రైతులు, పెంచలయ్య, రమణయ్య పశువైద్య సిబ్బంది కళ్యాణి, మస్తానయ్య పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-గుడ్లూరు: స్థానిక గుడ్లూరు మెయిన్ బజార్‌లో ఉన్న గాంధీ మహాత్ముని విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆ మహనీయునికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి గ్రామస్తులకు అల్పాహార అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అమరా మాల్యాద్రి ఉపాధ్యక్షుడు ఎయిర్టెల్ చిన్న, సెక్రటరీ ఇన్నమూరి గరటయ్య మండల బి.జె.పి అధ్యక్షుడు ఇన్నమూరి ప్రమీల సుధాకర్ ఆర్యవైశ్య యువకులు అచ్యుతమణి నూనె. సాయి, వి లక్ష్మీనారాయణ గుర్రం సునీల్ ఆర్యవైశ్య పెద్దలు. టీ.కొండయ్య శెట్టి, నూనె బాలాజీ రావు, గొల్ల రాజా, గొల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పశువుల మిశ్రమ దాణా శిక్షణ

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: కృష్ణపట్నం గ్రామాలకు చెందిన పశు వుల పెంపకం రైతులకు తక్కువ ఖర్చుతో స్థానికంగా లభించే పదార్థాలతో పశువుల మిశ్రమ దాణాను తయారు చేయడానికి పశు వుల పాల ఉత్పత్తిని పెంచడానికి పశువుల మిశ్రమ దాణాను తయారీ విధానాన్ని అదానీ ఫౌండేషన్ తమ కార్యాలయంలో గురువారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేశారు. శిక్షణా కార్యక్రమంలో చిల్లకూరు మండల మోమిడి పశుసంవర్ధక కేంద్రం పశుసంవర్ధక శాఖ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ షిరాజ్ ఖాన్ ఆధ్వర్యంలో లింగవరం గ్రామ వెటర్నరీ అసిస్టెంట్ హరీష్, మోమిడి గ్రామ పశువైద్యాధికారి జగ్రెష్ పాల్గొన్నారు. మరియు పశు వుల పెంపకం రైతులకు పశువుల మిశ్రమాన్ని ఎలా తయారు చేయాలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన రైతులు మాట్లాడుతూ అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ మిశ్రమ దాణాను తయారీ విధానం వలన తక్కువ ఖర్చు పశువుల పాల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదానీ ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్ షేక్ షాహుల్ హమీద్, డా. సి.హెచ్. రమేష్ బాబు మురళీ తదితరులు పాల్గొన్నారు.

జాతిపితకు నివాళి

విశాలాంధ్ర-ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడు లోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి ఆర్యవైశ్య మండల అధ్యక్షులు బాపనపల్లి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన ఉలవపాడు లో ఇప్పటివరకు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం లేకపోవడం తనకు ఎంతో బాధ కలిగించిందని ఈ సందర్భంగా తమ ఆర్యవైశ్య సంఘ సభ్యులతో చర్చించి త్వరలో పొట్టి శ్రీరాములు విగ్రహంతో పాటు భారత జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సన్నాహాలు చేస్తానని ఆయన తెలిపారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాలకు ఆర్యవైశ్యులు కలిసి రావాలని అదేవిధంగా త్వరలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సంబంధించిన మరిన్ని కార్యక్రమాలు సమిష్టి కృషితో నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పొన్నూరు రామాంజనేయులు ఆర్యవైశ్య యువ నాయకులు వక్కలగడ్డ మణికంఠ అయ్యప్ప కుమార్ తాతా సత్యం రాము, అనిల్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

చేనేతల బహిరంగ సభకు

ముందుస్తు సన్నాహక సమావేశానికి ఆహ్వానం

విశాలాంధ్ర-రాపూరు: ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన చేనేతల బహిరంగ సభకు ముందుస్తు సన్నాహక సమావేశం ఫిబ్రవరి 02వ తేది ఆదివారం కృష్ణా జిల్లాగన్నవ రంలోని మల్లికార్జున విద్యాసంస్థల ప్రాంగణం లో చేనేత జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద ప్రసాద్ అధ్యక్షతన జరుగునని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత కమిటి సభ్యులు పోముజుల హరి తెలియజేశారు. ఈ సందర్భంగా హరి తెలియజేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్వజాతి చేనేతలు, వృత్తి, ఉద్యమ, ఉద్యోగ వ్యాపార సంఘాల నాయకులు, వివిధ రంగాలలోని చేనేత ప్రముఖులు, మేధావులు, ప్రముఖ రాజకీయ నాయకులను అందరిని ఒకే వేదిక పైకి ఆహ్వానించి, నిర్మాణాత్మక మైన ప్రణాళిక, అనుసరించ వలసిన విధి విధానాలు, బాధ్యతగా నిర్వర్తించి వలసిన కార్యాచరణ, తదితరము ఖ్యమైన అంశాలు పై చేనేత ప్రము ఖుల అభిప్రాయాలు, సూచనలు, సలహాల మేరకు త్వరలో నిర్వహించు కోవాల్సిన అవశ్యకత ఉన్న చేనేతల బహిరంగ సభకు నామ కరణ, వివిధ కమిటీ ఏర్పాటు, తది తర అంశాల పై చర్చించి నిర్ణయాలు చేయుటకు, సమస్త చేనేతల కు విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ తదితర రంగాల్లో సమన్యాయం కోసం, చేనేతల ఆత్మ గౌరవం కోసం ఫిబ్రవరి 02 వతేది కృష్ణా జిల్లా గన్నవరం లోని మల్లికా ర్జున విద్యాసంస్థల ప్రాంగణంలో చేనేతల సభ నిర్వహణకు ముందుస్తు సన్నాహక సమావేశానికి చేనేతల శ్రేయస్సు కోరే ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చెయ్యాలని తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రంగాలలోని చేనేత ప్రముఖులందరూ ప్రధమంగా ఒకే వేదిక పై హాజరవుతున్నందున ప్రతిఒక్క చేనేతలు బాధ్యతగా విచ్చేసి విజయవంతం చేయాలని ప్రముజుల హరి తెలియజేశారు.

పులిగిల పాడు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని పులిగిల పాడు గ్రామం బిసిలో పశు సంవర్ధక శాఖ వారు పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పాడి పశువులలో నట్టల నివారణ మందులు వాటివలన కలిగె ఉపయోగాల గురించి రైతులకు వివరించడం జరిగింది. పాడి పశువు లకు, గేదాలకు, గొర్రెలకు, మెకలకు నట్టల నివారణ మరియు చికిత్సను అందించారు. పశుపోషణలో నట్టల నివారణ యొక్క ఉపయోగాలను రైతులకు తెలియజెసారు. చూడి పరీక్షలు నిర్వహించారు. గొర్రెలలో షిప్ ఫ్యాక్స్ టీకాలువెసియున్నారు. ఈ కార్యక్రమంలో 133 గేదలకు, అవులకు, 63 లేగదూడలకు, 1135 గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగిందని, 28 మంది రైతులు లబ్దిపొందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంవి అనిల్ కుమార్, జెవి ఓరమణయ్య పశు సంవర్ధక శాఖ సిబబంధి మరియు పులిగిలపాడు గ్రామం రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం

- అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: అభివృద్దే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అధికారులందరూ పనిచేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం వలేటివారిపాలెం మండలంలోని మండలప్రజాపరిషత్ కార్యాలయంలో సాయంత్రం ఎంపీపీ పొనుగోటి మౌనిక అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని దానికి తగ్గట్లుగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అధికారులందరూ వారంలో ఒకరోజు ఒక పంచాయతీలో పర్యటించి అక్కడ ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థ పూర్తిగా నాశనం చేశారని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీల మౌలిక వసతుల కొరకు నిధులు విడుదల చేశారని, ప్రభుత్వం వచ్చిన 8 నెలలోనే నియోజకవర్గంలో 15 కోట్ల రూపాయల సి.సి రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, మరల విడతలో సుమారు 9 కోట్ల రూపాయల బి.టి రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ద్వారా మన ఇళ్లపై మనమే కరెంటు ఉత్పత్తి చేసుకోగలమని ఎమ్మెల్యే సూచించారు. సౌర పవన విద్యుత్ కు కూటమి ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సౌర పవన విద్యుత్ వల్ల ప్రజలకు భారం తగ్గుతుందని, భవిష్యత్తులో కరెంట్ బిల్లు కట్టే భారం ఉండదని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ ప్రాజెక్టు కింద మండలంలో మా సొంత గ్రామం అయిన బడేవారిపాలెంను మోడల్ గ్రామంగా తీసుకున్నారని ఎమ్మెల్యే తెలియజేశారు. సర్వసభ్య సమావేశానికి చేసిన ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిశీలించి పరిష్కారం చూపించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మౌనిక మరియు జడ్పిటిసి ఇంటూరి భారతి ఎంపిడిఓ నరేంద్ర దేవ్, డీటీ నాయబ్ రసూల్, మండల అధికారులు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు, కార్యదర్శులు వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం మరియు ఇతర పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనసును ఏకాగ్రతగా ఉంచుకుంటే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చు

- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి: మనసును ఏకాగ్రతగా ఉంచుకుంటే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం కావలి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల 23వ వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు తమ లోపాలను సరిదిద్దుకొని కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే జీవితం సుఖమయం అవుతుందని తెలిపారు. పరిపక్వానికి పరిపక్వతకు మధ్య ఉన్న దశ ఇంటర్మీడియట్ దశ అని, చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఇంకో 7 సంవత్సరాలు కష్టపడి చదివితే, జీవితాంతం ఆనందంగా ఉండవచ్చు అని తెలిపారు. ఈ సమయంలో కష్టపడితే జీవితం ఆనందమయం అవుతుందని, అదే ఇప్పుడు మనం సంతోషాల కోసం సమయం వృధా చేస్తే జీవితం కష్టాల పాలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, పోతుగంటి అలేఖ్య, పోతుగంటి శ్రీకాంత్, దేవరకొండ శ్రీను, జనిగర్ల మనోహర్, దావులూరి దేవకుమార్, కాలేజీ యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోస్ట్ గార్డ్ రేజింగ్ డే ర్యాలీ

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఇండియన్ కోస్ట్ గార్డ్ 49వ రేజింగ్ డే సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు కృష్ణపట్నం కోస్ట్ గార్డ్ స్టేషన్ ఆఫీసర్ అజిత్ కుమార్ ఫరబ్ తెలిపారు. ఈనెల 28వ తేదీన విశాఖపట్నం కోస్ట్ గార్డ్ స్టేషన్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ కాకినాడ, నిజాంపట్నం మీదుగా గురువారం కృష్ణపట్నం కోస్ట్ గార్డ్ స్టేషన్కు చేరుకుంది. 1977 ఫిబ్రవరి ఒకటో తేదీన పోస్ట్ గార్డ్ ఏర్పాటయింది అన్నారు. నాటినుండి ప్రతి ఏడాది కో స్ట్ గార్డ్ డేను ఫిబ్రవరి 1 చేస్తున్నామన్నారు. ఈనెల 31 సాయంత్రానికి కృష్ణపట్నం కోస్ట్ గార్డ్ స్టేషన్ నుండి బైక్ ర్యాలీ బయలుదేరుతుందని 31 సాయంత్రానికి చెన్నై కోస్ట్ గార్డ్ స్టేషన్ చేరుకుంటుందన్నారు . ఫిబ్రవరి 1 చెన్నైలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం నేలటూరు పాలెంలో మత్స్యకారులతో సమావేశం నిర్వహించి మత్స్యకారులకు కోస్ట్ గార్డ్ ఏ విధంగా పనిచేస్తుంది అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణపట్నం కమాండెంట్ జెజె. ప్రదీప్ ఎ, కమాండెంట్ జేజే. ప్రకాష్, డిప్యూటీ కమాండెంట్ కార్తీక్, వి.మారా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని సన్మానించిన కాటంరెడ్డి

విశాలాంధ్ర-అనంతసాగరం: నెల్లూరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన డిబేట్ లో ప్రథమ స్థానం, క్విజ్ లో మూడో స్థానం సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వి.లక్ష్మీ చైత్రిక రెడ్డిని పాఠశాల విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక మండలం ఎంఈఓ టు కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం సోమశిల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించారు. విద్యార్థులపై శ్రద్ధ వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు గుండు బోయిన పెంచలయ్య, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. అనంతరం విద్యార్థి లక్ష్మీ చైత్రిక రెడ్డిని ఘనంగా సన్మానించి ప్రత్యేక బహుమతిని అందజేశారు.

డిప్యూటీ మేయర్ పదవికి పోటీ చేసే అర్హత టిడిపికి లేదు

మాజీ మంత్రి కాకాణి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పదవికి సంబంధించి పోటీ చేసే కనీస అర్హత తెలుగుదేశం పార్టీకి లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు. నెల్లూరు నగరంలోని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ గత కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 54 డివిజన్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పార్టీ సింబల్ మీద గెలుపొందారున్నారు. కనీసం ఒక సీటు కూడా గెలవలేని తెలుగుదేశం పార్టీ నేడు నైతిక విలువలకు నిలువునా పాతర వేసి అనేక ప్రలోభాలతో టిడిపి వైపు కార్పొరేటర్లను లాక్కుందన్నారు. వైసీపీ నుంచి గెలుపొంది నేడు టిడిపికి మద్దతు పలుకుతున్న వారు ఆ పార్టీకి ఓటు వేస్తే వెంటనే తాము న్యాయస్థానంలో న్యాయపోరాటం చేస్తామన్నారు. డిప్యూటీ మేయర్ కు పోటీపై పార్టీ అధిష్టానానికి వదిలి వేయడం జరిగిందని మా అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి సూచించిన ప్రకారం నడుచుకుంటామని ఈరోజు వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు ప్రజాసంఘాల నాయకులు సమిష్టిగా ఒక ఏకాభిప్రాయానికి రావడం జరిగిందని పార్టీ ఆదేశానుసారం రెండు రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తామన్నారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న నారాయణ తాను ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నెల్లూరు కార్పొరేషన్ లో కనీసం తెలుగుదేశం పార్టీ గుర్తుపై ఒక్క కార్పొరేటర్ ని కూడా గెలిపించుకోలేని తెలుగుదేశం పార్టీ ఈరోజు వైఎస్ఆర్సిపి గుర్తుపై ఎన్నికైన వారితో తమ గెలుపు అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఏదేమైనా ఈరోజు పార్టీ వీడి బయటకు వెళ్లిన వారందరూ కూడా ఒకసారిపునరాలోచించాలని వారిని కోరడం జరుగుతుందని కాకాని తెలిపారు ఈ సమావేశంలో నెల్లూరు నగర పార్టీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ రూరల్ ఇంచార్జ్ ఆనం జయకుమార్ రెడ్డి లతోపాటు వైఎస్ఆర్ సీపీకి చెందిన కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

సుబ్బమ్మ దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారి పాలెం మండలం కొండసముద్రం గ్రామంలో నెల్లూరు జిల్లా టెలికాం బోర్డు మెంబర్ గుర్రం మాల్యాద్రి అమ్మమ్మ గారైన ఇంటూరి సుబ్బమ్మ (షావుకారు) ఇటీవల మరణించారు. గురు వారం కొండసముద్రంలోని సుబ్బమ్మ ఇంటి వద్ద జరిగిన దశదిన కర్మ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లిపాడు గాంధీ ఆశ్రమాన్ని దక్షిణ భారత సబర్మతిగా మార్చేందుకు కృషి

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: సత్యం, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ వారి కబంధ హస్తాల నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన పూజ్య బాపూజీ శాంతి మార్గం నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ ఆశ్రమంలోని బాపూజీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. గాంధీ ఆశ్రమంలో విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు సభికులను అలరించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ అడుగడుగునా పూజ్య బాపూజీ జ్ఞాపకాలతో ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల స్పర్శతో పులకించిన పల్లిపాడు గాంధీ ఆశ్రమానికి రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సర్వజన హితమే నా మతమని చాటి చెప్పిన మహాత్మా గాంధీ మహోన్నత మానవతావాది అని కొనియాడారు. భారతదేశానికి జాతిపిత అయ్యారు. ఎందరో స్వాతంత్ర్య పోరాట యోధులకు స్వరాజ్య స్ఫూర్తిని రగిల్చిన పల్లిపాడు గాంధీ ఆశ్రమాన్ని మరో సబర్మతి ఆశ్రమంగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. ఆ ప్రయత్నంలో భాగంగానే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పల్లిపాడు గ్రామాన్ని దత్తత తీసుకొని తన ఎంపి నిధులతో రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. మహాత్ముడి స్వహస్తాలతో ప్రారంభమైన గాంధీ ఆశ్రమ ఘన చరిత్ర భావి తరాలకు తెలిపేలా పల్లిపాడును మరో సబర్మతిగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యేగా తాను ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి చేస్తున్నారాని తెలిపారు. కుల, మత అసమానతలు లేని సమాజం కోసం కలలు కన్న మహాత్మ గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయ కుమార్ రెడ్డి, గాంధీ ఆశ్రమ కన్వీనర్ కల్పనమ్మ, రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు గునుపాటి ప్రసాద్ రెడ్డి, యాలమూరి రంగయ్య నాయుడు, రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వీరేంద్ర నాయుడు, టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి టిడిపి తదితరులు పాల్గొన్నారు.